స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 52 | శనివారం, 11 జులై, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 52 | SATURDAY, JULY 11, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## సకలం చెరువు శిఖంలో ఫాతిమా కాలేజీ

● హైడ్రా ఎందుకు అక్కడికి వెళ్లడం లేదు ● ఎంఐఎంకు కాంగ్రెస్ ఎందుకు కొమ్ము కాస్తోంది ● ఎక్స్ వేదికగా బండి సంజయ్ విమర్శ

2 లో..



# ఈసారి 117 సీట్లు

## అసెంబ్లీ సీట్లు 182కు, లోక్‌సభ 26కు పెరుగుతాయి.. 2029లో ఎన్నికలు

● రైతు ఆశీర్వాద సభలో రైతు భరోసా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి ● అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు, లోక్‌సభ స్థానాలు 17నుంచి 26కు పెరుగుతాయని వెల్లడి ● తెలంగాణలో 20 ఎంపి సీట్లు గెలిపించి హైకమాండ్‌కు రాహుల్ ప్రధాని ● వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌దే గెలుపు ● కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీయంగా తొక్కివేస్తా ● బావామర్దులు కలసి ఊరువిద పడి తిరుగుతున్నారు ● కెసిఆర్‌ను ఫామ్‌హౌజ్‌కే పరిమితం చేసేశాం ● మధిర రైతు ఆశీర్వాద సభలో భరోసా నిధులు విడుదల ● బహిరంగ సభలో కీలక వ్యాఖ్యలు ● సభలో సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు

ఖమ్మం/చింతకాని, (వార్త వేదిక సూర్య):

వచ్చే శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 2029 మే, జూన్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో డీలిమిటేషన్ బిల్లు ఆమోదించుకునేందుకు బీజేపీ యత్నిస్తోందన్న రేవంత్ రెడ్డి, అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు, పార్లమెంట్ సీట్లు 17 నుంచి 26కు పెరుగుతాయని వెల్లడించారు. భద్రాచలం రాముడి మీద ఒట్టు, వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కేసీఆర్, అతని బంధువులు, దొంగ మిగతా 2లో..

*"వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో డీ లిమిటేషన్ బిల్లు ఆమోదించుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. వచ్చే శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవు. 2029 మే, జూన్‌లో జరుగుతాయి. అసెంబ్లీ సీట్లు 119 నుంచి 182కు, ఎంపీ సీట్లు 17 నుంచి 26కు పెరుగుతాయి. వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తాం. 117 సీట్లు గెలుస్తామని భద్రాచలం రాముడి మీద ఆన"*

\- రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి



## మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ

● డిప్యూటీ సీఎం భట్టి అభ్యర్థనతో సీఎం రేవంత్ అంగీకారం

2 లో..

# మాట తప్పడం రేవంత్ సంస్కృతి

● భద్రాద్రి రాముడి సాక్షిగా చెప్పిన రుణమాఫీ ఏమైంది? ● గోదావరిలో నీళ్లున్నా ఎత్తిపోయకపోవడం వైఫల్యమే ● తెలంగాణకు అన్యాయం చేసి చంద్రబాబుకు జలకప్పం ● సీఎం రేవంత్‌పై హరీశ్ ఆగ్రహం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):



మాట తప్పడం, పార్టీలు మారడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయ సంస్కృతి అని.. తాను అలా కాదని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డి 20 ఏళ్ల రాజకీయ చరిత్ర, తన 25 ఏళ్ల రాజకీయ చరిత్రే అందుకు నిదర్శనమని శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టంచేశారు. భద్రాద్రి శ్రీరాముడి సాక్షిగా సంపూర్ణ రుణమాఫీ చేస్తానని రేవంత్ చేసిన ప్రమాణం ఏమైందని ప్రశ్నించారు. కన్నెపల్లి నుంచి నీళ్ల ఎత్తిపోయలేని తన చేతగానితనాన్ని సీఎం అబద్ధాలతో కప్పిపుచ్చాలని చూడటం హీనమైన చర్య అని మండిపడ్డారు. 28 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినప్పుడే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు చెక్కు చెదరలేదని, ఇప్పుడు వస్తున్న లక్ష క్యూసెక్కుల వరదకు ఏదో జరుగుతుందని ఎందుకు భ్రమలు కల్పిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం నీటిని వదిలేస్తుంటే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టిసీమ, తాడిపూడి, పురుషోత్తపట్నం, పుష్కర ఎత్తిపోతల ద్వారా రోజుకు 3 టీఎంసీల చొప్పున మిగతా 2లో..

# గ్రామాల్లో రూ.9,355 కోట్లతో తాగునీటి పథకాలు

● 10 భారీ మల్టీ విలేజ్ డ్రింకింగ్ వాటర్ స్కీమ్‌ల ఏర్పాటు
● నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల కోసం రూ.1,811 కోట్లు
● 2,943 తాగునీటి పథకాలకు అనుమతులు మంజూరు
● పెద్దగెడ్డ రిజర్వాయర్ కమాండ్ ఏరియా ఆధునికీకరణ
● కేబినెట్ భేటీలో 30కి పైగా అంశాలకు కేబినెట్ ఆమోదం
● సోషల్ మీడియా దుష్ప్రచారాలపై ఆందోళన
● కేబినెట్‌లో సీరియస్‌గా చర్చ ● పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన డిజిపి ● టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశం




అమరావతి, (వార్త వేదిక సూర్య):

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో దాదాపు 30కి పైగా కీలక అజెండా అంశాలకు ఆమోదం లభించింది. వాటిలో ముఖ్యంగా.. మల్టీ విలేజ్ డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్ చేపట్టాలని నిర్ణయించారు. గ్రామాల్లో రూ.9,355 కోట్లతో 10 భారీ మల్టీ విలేజ్ తాగునీటి పథకాల మంజూరుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల కోసం రూ.1,811 కోట్లతో 2,943 తాగునీటి పథకాల కు అనుమతులు మంజూరు చేశారు. పెద్దగెడ్డ రిజర్వా యర్ కమాండ్ ఏరియా ఆధునికీకరణతో పాటు, కుప్పంలో ఫీడర్ ఛానెల్స్, బీరగానిపల్లె రిజ ర్వాయర్ పనులకు కేబినెట్ ఆమోదం లభిం చింది. భూసవికరణ నిర్ణయాలు.. అమరావ తిలో రెండో విడత కింద భూములిచ్చే 7 గ్రామాల రైతులకు రూ.లక్షన్నర వరకు సాగు రుణమాఫీ చేయాలని నిర్ణయించారు. 2026 జనవరి 6 కంటే ముందు తీసుకున్న రుణాలకు మాత్రమే ఈ మాఫీ వర్తిస్తుంది. భూములిచ్చిన, ఇవ్వబో యే రైతులకు ఏటా మెట్ట భూములకు రూ.3 వేలు, జరీబు భూములకు రూ.5 వేల చొప్పు న కౌలు పెంచే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. దీనితో మొత్తం కౌలు మెట్ట రైతులకు రూ.40 వేలకు, జరీబు రైతులకు రూ.60 వేలకు చేరనుంది. రెండో విడత భూసవికరణ పరిధిలోని 307 ఎకరాల ఇనాం భూములకు గానూ దేవదాయశాఖకు రూ.159 కోట్ల పరిహారం చెల్లించేందుకు ఆమోదం తెలిపారు. సీఆర్డీఏ ఆమోదించిన సంస్థలకు, ఎనఎఫ్‌డీబీ భారీ అక్వేరి యం' కార్యాలయానికి, అలాగే ఈశా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్, సీఐఐ గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ సంస్థలకు భూకేటాయిం పులు జరపనున్నారు. నెల్లూరులో ఐటిసి హో టల్, కడపలో మాధవి హోటల్, విజయవా డలో సరోవర్ పోర్టికో హోటల్‌కు ప్రత్యేక ప్రోత్సాహకాలను ఆమోదించారు. కడపలో ఇంటిగ్రేటెడ్ అమ్యూజ్మెంట్ పార్కు ఏర్పాటుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కొత్త పర్యాటక పాలసీలో భాగంగా రాష్ట్రంలో భారీ కాన్సర్ట్ (సంగీత/సాంస్కృతిక ప్రదర్శనలు)ల నిర్వహణకు ప్రత్యేక విధానాన్ని ప్రతిపాదించారు. పర్యాటక ప్రచారానికి రూ. 50 కోట్లు కేటాయించారు. ఎసఐపీబీ సిఫార్సుల మేర కు రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించారు. తిరుపతి జిల్లాలో 63 ఎకరాల్లో లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటుపై చర్చించారు. విశాఖపట్నం, గుం టూరు, నెల్లూరు జిల్లాలలో 'అంబేద్కర్ గురు కుల సీవోఈ'ల ఏర్పాటుకు ఆమోదం లభిం చింది. విద్యార్థులకు ఐఐటీ జేఈఈ, నీట్ పరీక్షల కొరకు మిగతా 2లో..






# గతంలో రైతుబంధు కోసం తిప్పించుకున్నరు

● రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలు ● పండించిన ప్రతి గింజను కొంటున్నాం ● రైతు ఆశీర్వాద సభలో డిప్యూటీ సీఎం భట్టి

ఖమ్మం, (వార్త వేదిక సూర్య):

తెలంగాణలోని రైతులకు పెట్టుబడి సాయం అందించే క్రమంలో ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రైతు భరోసా పథకం కింద నూతనంగా రూ. 1,009 కోట్ల నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల విదుగా విడుదల చేయగా, ఆ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. గత ప్రభుత్వం రైతు బంధు నిధుల కోసం 169 రోజులు తిప్పించుకునేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు ఇచ్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు. ఇప్పటివరకు 74 లక్షల మంది రైతులకు, 1.45 కోట్ల ఎకరాల మిగతా 2లో..



## టీఆర్ఎస్‌ను గెలిపిస్తే.. అక్క రాజ్యం చూపిస్తా

● తమ ప్రభుత్వంలో రైతుకు కుర్చీవేసి గౌరవిస్తాం
● మహిళల కోసం ప్రత్యేక కార్యాచరణ పట్టిస్తాం
● గిరిజనుల సమస్యలై ఢిల్లీ దాకా కొట్లాడుతాం
● పాంచజన్యంతో ముందుకు వెళతామన్న కవితక్క

2 లో..

# సెమీకండక్టర్ రంగంలో మరో భారీ పెట్టుబడి

● కేటీఆర్ చేతుల మీదుగా హైదరాబాద్‌లో కండౌ ఏఐ ఇండియా చిప్ డిజైన్ ప్రధాన కేంద్రం ప్రారంభం
● ప్రపంచస్థాయి చిప్ డిజైన్ హబ్‌గా హైదరాబాద్‌కు మరింత గుర్తింపు
● కృత్రిమ మేధస్సు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కొత్త అధ్యాయం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):




బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని కండౌ ఏఐ సంస్థ భారత చిప్ డిజైన్ ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించారు. కొండాపూర్‌లోని క్రిషే ఎమరాల్డ్‌లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ద్వారా ఆధునిక చిప్ రూపకల్పన, హై-స్పీడ్ కనెక్టివిటీ, కృత్రిమ మేధస్సు (ఏఐ) మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన అత్యాధునిక సాంకేతికతపై పరిశోధనలు, రూ పకల్పన చేపట్టనున్నారు. ఈ కేంద్రం ఏర్పా టుతో హైదరాబాద్ ప్రపంచస్థాయి సెమీకం డక్టర్ డిజైన్ హబ్‌గా మరింత బలోపేతం కా నుందని సంస్థ వెల్లడించింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంస్థ సీఈఓ, సహవ్యవస్థాప కుడు సృజన్ లింగా, ఉద్యోగులు, మిగతా 2లో..

# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

● హరీష్‌రావు అసమర్థుడని ఆనాడే గుర్తించిన కెసిఆర్
● హుజూర్ నగర్‌లో మోడల్ కాలనీకి మంత్రి ఉత్తమ్ శంకుస్థాపన

నల్లగొండ, (వార్త వేదిక సూర్య):



కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి ప్రధాన కారణం కేవలం బీఆరఎస్ పార్టీయేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కువ మొత్తం ఖర్చు పెడితే.. ఎక్కువ కమిషన్ వస్తుందనే దురాశతోనే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును తొలగించి కాళేశ్వరం అని పేరు మార్చారని ఆరోపించారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీష్ రావుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా నువ్వు పనికిరావని వి మామే నిన్ను పదవి నుంచి తీసివేసి సర్టిఫికెట్ ఇచ్చాడు కదా' అంటూ ఎద్దేవా చేశారు. రూ.38కోట్లతో తమ్మిడి హెట్టి ప్రాజెక్టు చేపట్టి కనీసం పూర్తి చేయలేక పోయారని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
11 జులై, 2026
సంపుటి: 2 | సంచిక: 52
Follow:

## సకలం చెరువు శిఖంలో ఫాతిమా కాలేజీ

- హైడ్రా ఎందుకు అక్కడికి వెళ్లడం లేదు
- ఎంఐఎంకు కాంగ్రెస్ ఎందుకు కొమ్ము కాస్తోంది
- ఎక్స్ వేదికగా బండి సంజయ్ విమర్శ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఫాతిమా మహిళా కళాశాల.. సకలం చెరువు పరిధిలో ఉందని కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి ఆరోపించారు. ఇది ప్రపంచమంతా చూస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చూడనట్లు నటిస్తోందని ఆయన మండిపడ్డారు. కళ్లున్నా చూడనట్లు నటిస్తూ ఎంఐఎం తొత్తుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎంఐఎం పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. పేదల ఇళ్లను హైడ్రా పేరుతో కూల్చి వేస్తున్న ప్రభుత్వం.. అందరికీ కనిపిస్తున్న ఈ ఆక్రమణను మాత్రం ఎందుకు గుర్తించలేకపోతోందని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బండి సంజయ్ పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులకు వెంటనే కంటి పరీక్షలు చేయించాల్సిన అవసరం ఉందంటూ బండి సంజయ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ నేతల కోసం రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ పరీక్షల తర్వాత కూడా వారికి చెరువు పక్కన కళాశాల కనిపించకపోతే సమస్య కళ్లలో కాదు.. వారి రాజకీయాల్లోనే ఉందని అర్థం చేసుకోవాలన్నారు. మరోవైపు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుతోందన్నారు. కాంగ్రెస్ ఎక్కడ రాజకీయ రంగోలి వేయాలనుకుంటే అక్కడ ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టిఎల్) గీతలు వారి మిత్రులకు అనుకూలంగా మారిపోతున్నాయంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికార పార్టీ తనకు అనుకూలంగా వ్యవస్థలను వినియోగిస్తోందని కేంద్ర మంత్రి ఆరోపించారు.

## కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు

- ప్రాజెక్ట్ పునరుద్ధరణపై కావాలనే జాప్యం
- నాకు పార్టీకన్నా తెలంగాణ ముఖ్యమన్న ఎంపి ఈటెల

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

కాళేశ్వరం విషయంలో డ్రామాలు ఆడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం, బీఆరఎస్‌పై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం విడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ చేయకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణకు నీళ్ల జంక్షన్ మిడ్ మానేరు అని తెలిపారు. కరువు వస్తుందని తెలిసీ ఎందుకు ఇలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. లోలెవల్ పాయింట్‌కు వచ్చే నీటిని ఎందుకు ఎత్తిపోయడం లేదని ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. 'నేను తెలంగాణ మట్టిబిడ్డను.. ఉద్యమకారున్ని.. అదే నా గుర్తింపు. నాకు తెలంగాణ ఫస్ట్.. తర్వాతే పార్టీ.. వ్యక్తిగతం. రాజకీయాల కోసం తెలంగాణ ప్రజలకు నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకోను. చీల్చి చెండాడుతా. నేను ఒకరు ఆడించినట్టు ఆడే వ్యక్తిని కాదు. మేము స్వయం ప్రకాశితులం. ఎవరో మాట్లాడిస్తేనో.. స్క్రిప్ట్ రాసి ఇస్తేనో.. ఎవరి మెప్పుకోసమో మాట్లాడేవాళ్లం కాదు. అలా ఆరోపించే నీచులకు నేను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. నేను కాంగ్రెస్ పార్టీని, ఇంకో పార్టీని తిట్టడానికి రాలేదు. పని చేయాల్సిన వారిని అడుగుతున్నా. దేవాదులకు బెరాజ్ లేదు.. లేకుండానే నీళ్ల పంపు చేస్తున్నారు. మేడిగడ్డలో నీళ్లు నింపమని అడగడం లేదు.. ఉన్న నీళ్లను పంప్ చేయమని అడుగుతున్నా. రాజకీయాలు చేసి రైతులను ఇబ్బంది పడితే ఖబర్దార్. హైదరాబాద్‌కి ఇప్పుడే 107 ఓఊఆ నీళ్ల సరఫరా తక్కువ ఉంది. నీటి కొరత వస్తే ఎటు పోవాలి' అని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## 15 నుంచి ఈహెచ్ఎస్ హెల్త్ కార్డులు

ఉద్యోగులతో భేటీలో సిఎస్ నిర్ణయం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎంప్లాTస్ హెల్త్ స్కీమ్ (ఈహెచఎస్) హెల్త్ కార్డులను జులై 15 నుంచి అమల్లోకి తీసుకురానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈహెచఎస్ అమలుతో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంపిక చేసిన ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు పొందే అవకాశం కలగనుంది. ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వెల్‌నెస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మరోవైపు ఈహెచఎస్ హెల్త్ కార్డులను త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల విడుదగా లాంఛనంగా పంపిణీ చేయనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# ఈసారి 117 సీట్లు..

(మొదటి పేజీ తరువాయి)

సర్వేలను ఓడిస్తామని సవాల్ చేశారు. ప్రతిపక్షాలను ఓడించేందుకు రోజూ 18 గంటలు పని చేస్తామని, కేసీఆర్ కుటుంబాన్ని మళ్లీ ఓడించే వరకు విశ్రమిం చనని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా చింతకా ని మండలం జగన్నాథపురంలో రైతు ఆశీర్వా ద సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి, రైతు భరోసా నిధులను విడుదల చేసిన అనంతరం మాట్లాడారు. సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే తన గుండె పులకిస్తోందన్న సీఎం, రాజకీయంగా తనకు పాలమూరు ప్రాణమని, తన రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం గుండెకాయగా పని చేసిందని తెలిపారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్ మాయమాటలు, మూటలతో ఎన్నికలకు వస్తున్నారని, వారిని ఎలా ఎదుర్కోగలరని కొందరు తనను ప్రశ్నించారని గుర్తు చేశారు. వాళ్లు ఎలా వచ్చినా కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తుందని ఆనాడే చెప్పానని, ఎన్నికల్లో తమ పార్టీకి 64 సీట్లు వచ్చాయని స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో మరో రెండు సీట్లు వచ్చాయన్నారు.



మాడిపోతావని ఎద్దేవా చేశారు. ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్ రైట్ అని వెల్లడించారు. రైతుల కళ్లలో ఆనందం చూడటమే తమ లక్ష్యమని, కల్వకుంట్ల కుటుంబంలోనే కుట్రలు, కుతంత్రాలు ఉన్నాయని, వారి కుటుంబంలో ఒకరిని చూస్తే ఒకరికి నచ్చదని విమర్శించారు.

### పాపాల భైరవుడు ఫామ్‌హౌస్‌కు పరిమితం..

బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికల్లో సున్నా సీట్లు వస్తాయని చేవెళ్ల సభలో చెప్పానని, చేవెళ్ల సభలో చెప్పినట్లే బీఆర్ఎస్‌కు గుండు సున్నా సీట్లు వచ్చాయని తెలిపారు. అన్ని ఎన్నికల్లోనూ తాను చెప్పినట్లు గానే ప్రజలు తీర్పు ఇచ్చారన్న ఆయన, అన్ని ఎన్నికల్లో ఓడించి పాపాల భైరవుడిని ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశామని అన్నారు. కౌరవ వంశాన్ని (క ల్వకుంట్ల కుటుంబం) తెలంగాణ గడ్డ మీద నుంచి తొలగిస్తామని, కల్వకుంట్ల కుటుంబాన్ని రాజకీ యంగా అణగ దొక్కేవరకు విశ్రాంతి తీసుకోనని స్పష్టం చేశారు.

### రైతు ఆశీర్వాద సభ.. ఎన్నికల ప్రచార సభగా..

ఖమ్మం జిల్లాలో జరిగిన రైతు ఆశీర్వాద సభ కాస్తా.. ఎన్నికల ప్రచార సభగా మారింది. రాహుల్‌ను ప్రధానిని చయేయడమే తమ లక్ష్యమని సిఎం రేంవత్ రెడ్డి ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో 20 పార్లమెంట్ సీట్లు గెలిపించాలని, దీంతో రాహుల్‌ను ప్రధానిని చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే వచ్చే ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్‌దే అధికారమని కూడా రేవంత్ ధీమా వ్యక్తం చేశారు.

### కల్వకుంట్ల కుటుంబంలోనే కుట్రలు, కుతంత్రాలు

నాడు వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని, నేడు వరి వస్తే కొనుగోలు చేసి బోనస్ ఇస్తున్నామని రేవంత్ రెడ్డి అన్నారు. రైతును రాజు చేయాలని మంత్రి తుమ్మల ప్రయత్నిస్తున్నారని, ప్రభుత్వం వచ్చిన రెండున్నరేళ్లలో రైతులకు రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు పెట్టామని పేర్కొన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని అసత్యాలు చెప్పారని, కేసీఆర్ ఇప్పుడు కరెంట్ తీగలు పట్టుకో కాకిలా



### భద్రాచలం రాముడు మునగాలా?

మేడిగడ్డలో నీళ్లు నింపాలని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారని, ఒకవేళ మేడిగడ్డలో నీళ్లు నింపితే భద్రాచలం మునుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. రాజకీయాల కోసం భద్రాచలం రాముడు మునగాలా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు బీజేపీ నేతలతో రాత్రి మంతనాలు చేస్తున్నారని ఆరోపించిన సీఎం, బీజేపీతో మంతనాలు చేయట్లేదని హరీశ్‌రావు ప్రమాణం చేస్తారా? అని సవాల్ విసిరారు. తాటిచెట్టంత పెరిగిన ఆయనకు బుర్రలో గుజ్జు లేదని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, బీఆరఎస్, భాజపాపై విమర్శలు చేశారు. ఇక్కడి ప్రజలను చూస్తే నా గుండె పులకిస్తోంది. రాజకీయంగా నాకు పాలమరు ప్రాణం. నా రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం గుండెకాయగా పనిచేసింది. నేడు వరి కొనుగోలు చేసి బోనస్ ఇస్తున్నాం. రైతును రాజు చేయాలని మంత్రి తుమ్మల ప్రయత్నిస్తున్నారు.

## మధిరలో ఇంజినీరింగ్ కాలేజీ

ఖమ్మం, జులై10 (వార్త వేదిక సూర్య):

ఖమ్మం జిల్లా మధిరలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటుకు సిఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి మేరకు కాలేజీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా భట్టి కోర్కెను అభినందించారు. పేదలు చదువుకునేందుకు కోరిన చిన్న కోర్కెగా అభివర్ణించారు. చింతకాని మండలం జగన్నాథపురంలో రైతు ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి సభను ఉద్దేశించి ప్రసంగించారు. చివరలో భట్టి విక్రమార్క చేసిన విజ్ఞప్తి మేరకు కాలేజీ ఏర్పాటును అంగీకరించారు. ఈ సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రామసాయం రఘురాం రెడ్డి, బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఇదే వేదిక నుంచి రతు భరోసా నిధుల విడుదలతో పాటు రైతులకు ఈ'పట్టాదార్ పాస్‌బుక్స్ జారీ చేసారు.1.44 లక్షల మంది రైతుల ఖాతాల్లో 100 9.15 కోట్లు జమ చేశారు. తాజా విడుదలతో కలిపి రాష్ట్రంలో ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేసిన మొత్తం రైతు భరోసా సాయం రూ. 8,759 కోట్లకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా సాగు చేస్తున్న రైతులకు ఆర్థికంగా అండగా నిలవడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిధులను ఎప్పటికప్పుడు కేటాయిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సాయం ద్వారా ఇప్పటివరకు దాదాపు 74 లక్షల మంది రైతులకు నేరుగా లబ్ధి చేకూరింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.45 కోట్ల ఎకరాల సాగు భూములకు గానూ మొత్తం రూ. 7,750 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించినట్లు అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

రూ. 20 కోట్లతో నిర్మిస్తున్న మోడల్ కాలనీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. బీఆరఎస్ నేతలపై, ముఖ్యంగా మాజీ మంత్రి హరీష్ రావుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కవిత ఆన్ రికార్డ్‌గా చెప్పిన 1400 కోట్ల కమిషన్ వ్యవహారాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. కనీసం మట్టి పరీక్షలు కూడా నిర్వహించకుండా, అధికారులు సూచించిన చోట కాకుండా ఐదు కిలోవిటర్ల దూరంలో, ఇసుకపై పునాది వేయడం వల్లే ప్రాజెక్టు కూలిపోతుందని సేఫ్టీ కంట్రోల్ ముందే హెచ్చరించినా బీఆరఎస్ వినలేదని ఉత్తమ్ మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ టీమ్ హెచ్చరించినా పట్టించుకోకుండా.. ఇప్పుడు కాంగ్రెస్‌పై నిందలు వేయడం సరికాదన్నారు. డ్యామ్ సేఫ్టీ అధికారులు నీటిని నిల్వ చేయొద్దని చెబుతున్నా.. బీఆరఎస్ నేతలు ఇంకా మోసపూరిత మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేటకు వస్తున్న నీళ్లు ఎస్సారెస్పీ స్టేజ్'2 ద్వారా వస్తున్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా కాళేశ్వరం నీళ్లు వదల్లేదని స్పష్టం చేశారు. తెలంగాణను అప్పులమయం చేసిన బీఆరఎస్ తప్పులను సరిదిద్దుతూ.. డ్యామ్ సేఫ్టీ అధికారుల సూచనల మేరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భరోసా ఇచ్చారు.

# టీఆర్ఎస్‌ను గెలిపిస్తే.. అక్క రాజ్యం చూపిస్తా

కొత్తగూడెం, (వార్త వేదిక సూర్య):

ఎన్నికల్లో తెలంగాణ రక్షణ సేనను గెలిపిస్తే.. రైతును రాజును చేసి చూపిస్తానని ప్రజలకు ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం రాగానే ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రైతుకు ప్రత్యేక కుర్చీ వేయిస్తామని తెలిపారు. త్వరలోనే మహిళల కోసం ఒక ప్రత్యేకమైన వినూత్న ఆలోచనను చేశానని చెప్పారు. దీనిని త్వరలోనే ప్రకటిస్తానని పేర్కొన్నారు. అన్న రాజ్యం కాదు.. 'అక్క రాజ్యం' ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని తెలిపారు. కొత్త పార్టీలో మార్పులు ఉంటాయని.. 'పాంచజన్యం' పేరుతో ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా ఆమె చెప్పారు. ఎంత పెద్ద సమస్యకైనా మొదటి అడుగుతోనే పరిష్కారం.. తన ప్రయాణానికి వి సహకారం కావాలని ప్రజలను కోరారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కొత్త గంగారం గ్రామం ఆదివాసి నాయకపోడు గ్రామాల్లో సమస్యలు వారి జీవన విధానాన్ని తెలంగాణ రక్షణ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాజకీయాల కోసం రాలేదని.. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికే వి ముందుకు వచ్చానని అన్నారు. వెనకబడిన ఆదివాసీ గిరిజనుల కోసమే 'తెలంగాణ రక్షణ సేన' పార్టీని స్థాపించానని వివరించారు. సమాజంలో ఉన్న వెనకబడిన వ్యవస్థను మార్చడానికే ఆడబిడ్డగా ధైర్యంగా తాను ముందుకు వచ్చానని పేర్కొన్నారు. వి గ్రామానికి రావడం పుట్టింటికి వచ్చినట్లుగా ఉంది.. గ్రామ దేవతల దర్శనం కల్పించిన ప్రజలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మార్పు రాలేదు.. నిరుద్యోగం, కరెంట్ కష్టాలు ఇంకా పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకపోడు జాతిని 'గోండు నాయకపోడు' అని పిలవడం తీవ్ర బాధాకరమని అన్నారు. 1950 రికార్డుల్లో నాయకపోడు పేరు లేకపోవడం దురదృష్టకరం.. గిరిజనుల హక్కుల కోసం ఢిల్లీ దాకా పోరాడుతామని పేర్కొన్నారు. తెలంగాణలో ఆదివాసీకి బిడ్డలు బైక్ కొందామన్నా బ్యాంకులు లోన్ ఇవ్వడం లేదని అన్నారు. బ్యాంకులు లూటీ చేసిన వారి అప్పులు మాఫీ చేసిన బీజేపీ సర్కార్.. గిరిజనులకు ఎందుకు రుణాలు ఇవ్వట్లేదు? అని ఆ పార్టీ నేతలను కవిత సూటిగా ప్రశ్నించారు. విదేశాల తరహాలో ఇక్కడి ఆదివాసీలకు రూ.2 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకు బ్యాంక్ లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ పిల్లలందరికీ ఉచిత విద్య, వైద్యం అందించాలి.. ఇది వారి ప్రాథమిక హక్కు అని అన్నారు. ఎస్టీలకు కేటాయించిన వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని కల్వకుంట్ల కవిత ఆరోపించారు.

## డిపెండెంట్ ఉద్యోగాలపై పోరాటం ఆగదు

- 20నుంచి చేపట్టబోయే దీక్ష యధాతథం
- మణుగూరు పర్యటనలో కవిత స్పష్టీకరణ

మణుగూరు, జులై10 (వార్త వేదిక సూర్య):

సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో పోరాటం సాగుతుందని తెలంగాణ రక్షణ సేన టీఆరఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. 20వ తేదీ లోపు డిపెండెంట్ ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టత ఇస్తే దీక్ష విరమణ చేస్తామని చెప్పారు. ప్రభుత్వం హామీ ఇవ్వకుంటే గాంధేయ మార్గంలో నిరాహార దీక్ష చేయనున్నట్లు కవిత ప్రకటించారు. శుక్రవారం ఆమె మణుగూరులో పర్యటించారు. రెండో విడత 'బాయిబాట' రెండో రోజు పర్యటనలో భాగంగా మణుగూరు సింగరేణి పీకే ఓసీపీ'2 ను సందర్శించారు. ఫస్ట్ షిఫ్ట్ కార్మికులతో మాట్లాడేందుకు కవిత ప్రయత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం కవితను సింగరేణి అధికారులు అనుమతించడంతో కార్మికులతో మాట్లాడారు. ఈ నెల 20 తేదీన నిరవధిక నిరాహార దీక్ష చేయనున్నట్లు తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాల భర్తీ కోసం మెడికల్ బోర్డ్ ఏర్పాటు చేయాలని కవిత డిమాండ్ చేశారు. డిపెండెంట్ ఉద్యోగాలు సింగరేణి కార్మికుల హక్కు అని అన్నారు. అలియాస్ పేర్లు ఉన్న వారి నుంచి అఫిడవిట్లు తీసుకుని పేర్లు మార్చాలన్నారు. సింగరేణి బకాయిలు రూ.50 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో మడు వేల ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. నెలకు రెండు సార్లు మెడికల్ బోర్డు నిర్వహించాలన్నారు.



## మాట తప్పడం రేవంత్ సంస్కృతి

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే 60 టీఎంసీలకు పైగా వినియోగించుకుందని తెలిపారు. పట్టిసీమలో మొత్తం 24 మోటార్లను ఫుల్ రన్‌లో ఉంచి గోదావరి జలాలను ఏపీ ప్రభుత్వం కృష్ణా డెల్టాకు తరలిస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం మాత్రం చేతులు ముడుచుకుని కూర్చోవడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణకు నష్టంచేసి.. తన గురువు చంద్రబాబుకు జలకప్పం కడుతున్నట్లుగా రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బాహుబలి పంపులు సిద్ధంగా ఉన్నా.. ఆన్ చేయకపోవడం చంద్రబాబుతో చీకటి ఒప్పందంలో భాగమేనని విమర్శించారు. కన్నెపల్లి వద్ద లక్ష క్యూసెక్కుల ప్రవాహం ఉన్నా పంపులు ఆన్ చేయకుండా నీటిని దిగువకు వదిలేయడం తెలంగాణ రైతాంగానికి రేవంత్ చేస్తున్న నమ్మక ద్రోహమని మండిపడ్డారు. నీళ్లు ఉండి కూడా వాడుకోకపోవడం కంటే పెద్ద వైఫల్యం ఇంకేముంటుందని హరీశ్‌రావు నిలదీశారు. రైతుల కడుపు కొట్టే రాజకీయాలు మంచివి కావని హితవు పలికారు. తెలంగాణను కరువు కోరల్లోకి నెట్టి చంద్రబాబు రుణం తీర్చుకునే రాజకీయాలు మానుకోవాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ ద్వేషంతో తెలంగాణ రైతుల భవిష్యత్తును బలిచేయడం క్షమించరాని నేరమని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ తాగు, సాగునీటి గోసకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. వెంటనే కన్నెపల్లి పంపులు ఆన్ చేసి ఎల్లంపల్లి, అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్నసాగర్ సహా అన్ని రిజర్వాయర్లను నింపాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## గ్రామాల్లో రూ.9,355 కోట్లతో తాగునీటి పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

రెసిడెన్షియల్ కోచింగ్ ఇచ్చే ప్రతిపాదనలకు క్యాబినెట్ ఓకే చెప్పింది. విశాఖపట్నంలో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు ఆమోదం లభించింది.

### సోషల్ మీడియా దుష్ప్రచారాలపై ఆందోళన

సోషల్ విడియా అంశంపై ఏపీ కేబినెట్‌లో సీరియస్‌గా చర్చ జరిగింది. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు అధ్యక్షత కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సోషల్ విడియాపై డీజీపీ, ఇతర పోలీస్ అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. సోషల్ విడియాలో ప్రభు త్వానికి వ్యతిరేకంగా, నేతలను కించపరుస్తూ వస్తున్న వీడియో లపై మంత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. భావ ప్రకటనా స్వేచ్ఛను గౌరవిస్తూనే అభ్యంతరకర వ్యాఖ్యలను ఏ మాత్రం ఉపేక్షించవద్దని పోలీస్ అధికారులకు కేబినెట్ ఆదే శాలు జారీ చేసింది. ఇందుకోసం వెంటనే టాస్క్ ఫోర్స్‌ను ఏ ర్పాటు చేయాలని పోలీస్ అధికారులను మంత్రిమండలి ఆదేశించింది. అవసరమైతే బయటనుంచి సిబ్బందిని తీసుకోవాలని సూచించింది. న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా కొత్తగా పీపీలను నియించు కోవాలని ఏపీ కేబినెట్ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వంపై అభూత కల్పనలు, అసత్యాలు, అసలు విషయాలు వక్రీకరిస్తే మాత్రం ఉపేక్షించవద్దని మంత్రు గట్టిగా కోరినట్లు తెలుస్తోంది. ఈరోజు నుంచే సోషల్ విడియా పై పోలీస్ యంత్రాంగం పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరి ంచాలని స్పష్టం చేసింది. ఇప్పటికే సోషల్ విడియాపై ప్రభు త్వం నియమించిన కేబినెట్ సబ్ కమిటీలో కూడా చర్చిం చాలని ఆదేశించింది. వైసీపీ నేతలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం నుంచి దృష్టి మరల్చేందుకు కొత్త పద్ధతి ఎన్నుకున్నా రని మంత్రులకు సీఎం చంద్రబాబు చెప్పారు.

## గతంలో రైతుబంధు కోసం తిప్పించుకున్నారు

(మొదటి పేజీ తరువాయి)

భూములకు గానూ మొత్తం రూ. 8,759 కోట్ల పెట్టుబడి సాయాన్ని అందించామన్నారు. అలాగే మహిళా సంక్షేమానికి కట్టుబడి కేవలం రెండున్నర ఏళ్లలోనే మహిళలకు రూ. 67,000 కోట్ల రుణాలను అందించామని, పండించిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తూ రైతును రాజుగా చూస్తున్నామని భట్టి స్పష్టం చేశారు. మరోవైపు గత బీఆరఎస్ ప్రభుత్వంపై భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఒక్కటి కూడా దెబ్బతిన లేదని, కానీ బీఆరఎస్ నాయకులు రూ.27,000 కోట్లతో అయిపోయే ప్రాజెక్టును రూ.1,47,000 కోట్లకు పెంచి, కట్టక కట్టక కట్టిన కాళేశ్వరాన్ని కూల్చేశారని మండిపడ్డారు. హరీష్ రావు అబద్దాలన్నీ ప్రోగేసి మాట్లాడుతున్నారని, బీఆరఎస్ చేసి న అప్పులు, వడ్డీలు కడుతూనే తాము ఉద్యోగుల బిల్లులు క్లి యర్ చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని వివరిం చారు.

## సెమీకండక్టర్ రంగంలో మరో భారీ పెట్టుబడి

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమల ప్రతినిధులు, భాగస్వామ్య సంస్థలు, ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు. దీపప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి, ఏఐ మౌలిక సదుపాయాలకు సంబంధించిన అత్యాధునిక సాంకేతికతలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి సెమీకండక్టర్ ఇంజినీరింగ్ ప్రతిభకు హైదరాబాద్ చిరునామాగా మారిందని అన్నారు. కండౌ ఏఐ తన భారత ప్రధాన కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడం నగరానికి మరో ప్రతిష్ఠాత్మక గుర్తింపని పేర్కొన్నారు. ఈ సంస్థ ద్వారా అధిక విలువ కలిగిన ఉపాధి అవకాశాలు, సాంకేతిక ఆవిష్కరణలు మరింత పెరుగుతాయని, తెలంగాణ సెమీకండక్టర్ రంగ అభివృద్ధికి ఇది మరింత ఊతమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంస్థ సీఈఓ సృజన్ లింగా మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యుత్తమ సెమీకండక్టర్ ఇంజినీరింగ్ ప్రతిభ హైదరాబాద్‌లో ఉందని, దీర్ఘకాలిక పెట్టుబడులతో ఇక్కడే ప్రపంచస్థాయి చిప్ డిజైన్ సాంకేతికతను అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, ప్రభుత్వంతో కలిసి భవిష్యత్ సెమీకండక్టర్ ఇంజినీర్లను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు.




## నాన్నపై కోపంతో ఒంటిపై డిజిల్ పోసుకొని నిప్పు పెట్టుకున్న ఇప్ప అంజమ్మ

దేవరకొండ జూలై 10 (వార్త వేదిక సూర్య ):-



కొండమల్లేపల్లి గ్రామంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఇప్ప అంజమ్మ భర్త ఇప్ప శివ వయస్సు 33 సంవత్సరములు కులము బుడగ జంగం, వృత్తి పాత ఇనుప సామాన్ల వ్యాపారం అను ఈమె తన ఇంటికి ఎదురుగా ఉన్న కడారి అంజయ్య వెంచర్ గోడ ప్రక్కన పాత ఇనుప సామాన్లు పెట్టుకుంటుంది అయితే ఆ గోడ అవతలి వైపున నివాసం ఉంటున్న కొండపల్లి శ్రీను అనే వ్యక్తి అక్కడ సామాన్లు పెట్టవద్దని గొడవ పెట్టుకుంటున్నాడు. ఈరోజు ఉదయం ఐదున్నర గంటల ప్రాంతంలో కొండపల్లి శ్రీను అతని భార్య అయిన కొండపల్లి పుష్పలత అతని తల్లి కొండపల్లి ముత్యాలమ్మలు ఇప్ప అంజమ్మ ఇంటి మీదికి వచ్చి ఆమెతో గొడవపడి అక్కడ సామాన్లు తీసివేయమని నానా బూతులు తిట్టినారు. దీనితో అంజమ్మ మనస్థాపశీ చెంది తన ఇంటిలో ఉన్న డీజిల్ ఒంటిపై పోసుకొని తనకు తానుగా నిప్పట్టించుకుంది ఆమెను చికిత్స గురించి దేవరకొండ సంజీవినిహాస్పిటల్ తరలించి చికిత్స అందిస్తున్నారు. బాధితురాలు భర్త అయిన ఇప్ప శివ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది

## కేసీఆర్ చెప్పిందే నిజం అవుతున్నది

### -దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ జూలై 10 (వార్తా వేదిక సూర్య):-

కత్తి ఆంధ్రోడిదే కానీ పొడిచేటోడు మాత్రం మన తెలంగాణ వాడే" అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు నేడు నిజమవుతున్నాయని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తాకట్టు పెడుతోందని ఆయన విమర్శించారు. ముఖ్యంగా రాష్ట్రానికి చెందిన నీటి హక్కుల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను విస్మరించి, ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గం తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఊడిగం చేస్తున్నట్టుగా కనిపిస్తోందని అన్నారు. తెలంగాణ రైతుల భవిష్యత్తు, సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారని, రాష్ట్ర హక్కులను కాపాడే దిశగా ప్రభుత్వం వెంటనే తన వైఖరిని మార్చుకోవాలని రమావత్ రవీంద్ర కుమార్ కోరారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలి : కేతావత్ భీల్యా నాయక్


దేవరకొండ జులై 10 (వార్త వేదిక సూర్య ):-



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో అందరూ పాల్గొని తమ ఓటు వివరాలను తెలుసుకోవాలని.ప్రతి గ్రామాలలో పట్టణాలలో మన బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు అండగా మన పార్టీ తరుపున బి ఎల్ ఏ లు ఉన్నారని ఎమైన తప్పులు సవరన చేసే సమయంలో వారి అడిగి పామ్ ని క్షుణ్ణంగా చదివి నింపాలని అన్నారు మన పార్టీ ఓటర్ల ఓటు తోలిగిపోకుండ చూసే బాధ్యత బి ఎల్ ఏ లదే అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ గారు అన్నారు.అదే విదంగా రోహింగ్యాల ఓట్లు, అనుమానంగా ఉన్న ఓట్లను తొలగించే విధంగా బి ఎల్ ఓ లకు ఫిర్యాదు చేయాలని ఈ ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమం చాల ముఖ్యమైన ది అని దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న బిఆర్ఎస్ నాయకులందరు పాల్గోనాలని బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు కేతావత్ భిల్యా నాయక్ అన్నారు

## చేనేత ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ బీఆర్ఎస్ ప్యానెల్ అభ్యర్థులు

గట్టుప్పల.జులై 10 వార్త వేదిక సూర్య:



గట్టుప్పల మండల కేంద్రం లో రెండు చేనేత సహకార సంఘం ఎన్నికల్లో తొమ్మిది డైరెక్టర్ స్థానాలకు ఐదు బిఆర్ఎస్ అభ్యర్థులు కర్నాటి వజ్రమ్మ దోర్నాల నరేందర్, ఫిషికే రాంబాబు, నారని జగన్ జెల్లా మహాలక్ష్మి, గెలుపొందారు. నాలుగు కాంగ్రెస్ అభ్యర్థులు నామని వెంకటేశం సామల యాదయ్య చేరుపల్లి చంద్రమోలి చిలుకూరి విజయలక్ష్మి గెలుపొందారు అధ్యక్ష పదవిని బీఆర్ఎస్ అభ్యర్థి కర్నాటి వజ్రమ్మ దక్కించుకుంది.ధనలక్ష్మి సిల్క్ చేనేత సహకార సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్యానెల్ కు సంబంధించిన కాంగ్రెస్ అభ్యర్థులు నామని శివరమ్, రాపోలు దశరథ,జెల్లా శ్రీనివాస్, జగన్నాధం, దోర్నాల నారాయణ గెలుపొందారు. బిఆర్ఎస్ పార్టీ ప్యానల్ కు సంబంధించిన అభ్యర్థులు అవ్వారి శ్రీనివాస్, జెల్లా విష్ణు, చిలుకూరి లక్ష్మమ్మ,కర్నాటి లక్ష్మీ,నలుగురు గెలుపొందారు.అధికార పార్టీ చెర్మెన్ పీఠాన్ని నామాని శివ రామ్ దక్కించుకున్నారు.

# విద్యార్థులకు డైరీల పంపిణీ



నల్లగొండ బ్యూరో, జులై 10 (వార్తా వేదిక సూర్య )

కట్టంగూర్ మండలంలోని చెరువు అన్నారం ప్రాథమిక పాఠశాలలో పిఆర్టియు టీఎస్ కట్టంగూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 1100 మంది విద్యార్థినీ విద్యార్థులకు డైలీ హోం వర్క్ సూచించే డైరీలను మండల విద్యాధికారి అంబటి అంజయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంలో భాగంగా పి ఆర్ టి యు టి ఎస్ కట్టంగూర్ మండల శాఖ ఆధ్వర్యంలో పోయిన విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలు రాసిన అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం తో పాటు ఈ విద్యా సంవత్సరంలో, పిఆర్టియు మండల శాఖ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య సహకారంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు డైరీలు పంపిణీ చేయడం అభినందనీయమని, పి ఆర్ టి యు మండల శాఖను అభినందిస్తూ,ప్రతి ప్రాథమిక పాఠశాలల లోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ డైరీలను సద్వినియోగపరుచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరువు అన్నారం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపురం భీమయ్య, యూపీఎస్ ఎర్రసానిగూడెం ప్రధానోపాధ్యాయులు చింత యాదగిరి, పిఆర్టియు మండల శాఖ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సమ్మెటి తిరుమలేష్,తడకమళ్ళ శ్రీనివాస్ జిల్లా బాధ్యులు సముద్రాల నారాయణ, కోటిలింగయ్య మండల అసోసియేట్ అధ్యక్షులు సిహెచ్ నరేష్, వెంకయ్య సంపత్ కుమార్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, రవికుమార్,ధనుంజయ, సైదులు మరియు సోదర సంఘ బాధ్యులు చిట్టబోయిన లింగయ్య, శేఖర్, కుంచెం నాగేశం పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

### ఎస్ఎఫ్ఐ -- ఏఐఎస్ఎఫ్ -- పీడీఎస్‌యూ -- డివైఎఫ్ఐ

నల్లగొండ బ్యూరో, జులై 10 (వార్తా వేదిక సూర్య )

విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు జూలై 10 న నల్గొండ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగింది. ముందుగా పట్టణంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించుకుంటూ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖమ్మం పాటి శంకర్, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇందూరు సాగర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముదిగొండ మురళీకృష్ణ, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ లు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 273 ప్రభుత్వ పాఠశాలలను నాలుగు కిలోమీటర్ల పరిధిలో విలీనం చేయాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ నిర్ణయం గ్రామీణ, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల విద్యకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. విద్యాశాఖలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకుల కొరతను నివారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు, ఫర్నిచర్, ల్యాబ్‌లు, లైబ్రరీలు తదితర మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేయడం, పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు తదితర వస్తువులను బలవంతంగా కొనుగోలు చేయించడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకోవడం ఆపాలని, ఈ అక్రమాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న



విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో అందక వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జాతీయ విద్యా విధానం (ఎన్.ఈ.పి--2020) ను తెలంగాణ లో అమలు చేయకుండా ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని, విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతమైన ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి పవన్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గాదెపాక సూర్య తేజ, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్, విద్యార్థి సంఘాల నాయకులు బి.వి చారి,సైఫ్, అదిల్, వేణు,కండె యాదగిరి,రావణ్, భాను, గౌతమ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన హోంగార్డుకి ఘన సన్మానం



- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్

నల్గొండ టౌన్ జులై 10 వార్త వేదిక సూర్య

నల్గొండ జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డుగా సుమారు 30 సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందుతున్న హోంగార్డు వెంకటాచారికి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, వెంకటాచారికి శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కూడా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వెంకటాచారి తన మూడు దశాబ్దాల సుదీర్ఘ సేవా కాలంలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖలో అందరి మన్ననలు పొందారని కొనియాడారు. విధి నిర్వహణలో చూపిన నిబద్ధత ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు

పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి మాత్రమేనని, వ్యక్తిత్వానికి కాదని ఎస్పీ అన్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా సమాజానికి సేవ చేసే అవకాశాలు ఎన్నో ఉంటాయని సూచించారు. భవిష్యత్తులో కుటుంబపరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా జిల్లా పోలీస్ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైతే తనను నేరుగా సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు

ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (ఆర్.ఐ.) సంతోష్, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, హోంగార్డులు మరియు వెంకటాచారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్ షకీర్‌ను సన్మానించిన ఎస్పీ

నల్గొండ టౌన్ జులై 10 వార్త వేదిక సూర్య

హైదరాబాద్ మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో జూలై 7 నుంచి 9 వరకు నిర్వహించిన 5వ తెలంగాణ రాష్ట్ర పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026లో విశిష్ట ప్రతిభ కనబర్చి మూడు కాంస్య పతకాలు సాధించిన నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయం పాలనా విభాగంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ షకీర్ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్, సన్మానించి అభినందించారు

ఈ రాష్ట్ర స్థాయి క్రీడల్లో షకీర్ బాడీ బిల్డింగ్, జూడో, రెజ్లింగ్ విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబర్చి మూడు కాంస్య పతకాలు సాధించి నల్లగొండ జిల్లా పోలీసు శాఖకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆయనకు శాలువా కప్పి సత్కరించి జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్. మాట్లాడుతూ, తమ విధులను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు క్రీడల్లోనూ రాణించడం ఎంతో గర్వకారణమని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని మాత్రమే కాకుండా మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అలాంటి లక్షణాలు విధి నిర్వహణలో ఎంతో కీలకమని చెప్పారు.

రాష్ట్ర స్థాయిలో మూడు పతకాలు సాధించడం నిరంతర సాధన, పట్టుదల, అంకితభావం ఉన్నప్పుడే ఇలాంటి విజయాలు



సాధ్యమవుతాయని ఎస్పీ గారు కొనియాడారు. షకీర్ సాధించిన ఈ విజయం నల్లగొండ జిల్లా పోలీసు శాఖకు గర్వకారణమని, ఇతర పోలీసు సిబ్బందికి కూడా క్రీడల్లో రాణించేందుకు ఇది స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు

భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి తెలంగాణ పోలీసు శాఖకు, నల్లగొండ జిల్లా పోలీసు శాఖకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ షకీర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏ.ఓ శివ ప్రసాద్, సూపరిండెంట్లు శ్రీకాంత్, షబ్బీర్ విజయ్ సిబ్బంది పాల్గొని షకీర్‌ను అభినందించారు.



## విద్యను అందించే బాధ్యత నుండి రాష్ట్ర ప్రభుత్వం వైదొలుగుతుంది

### PDSU ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్

నల్గొండ టౌన్ జులై 10 వార్త వేదిక సూర్య

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే బాధ్యత నుండి క్రమంగా తప్పుకుంటుందని పిడిఎస్ యూ జిల్లా నాయకులు పిట్టల అనిల్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలనీ వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా నకిరేకల్ పట్టణంలోని స్కూల్స్, కళాశాలలు పిడిఎస్ యూ ఆధ్వర్యంలో తరగతులు బహిష్కరణ చేయడం చేయడం జరిగింది

ఈసందర్భంగా పిట్టల అనిల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని, విద్యాశాఖ కి ఇప్పటివరకు మంత్రిని కేటాయించలేదని, 24 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదింపు చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలలో విద్య వ్యాపారాన్ని అరికట్టడానికి ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ నిధులు 10,000 వేల కోట్లను విడుదల చేయాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలకు హాస్టల్స్ మరియు గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని, ప్రభుత్వ పాఠశాలలో సకాలంలో యూనిఫామ్స్ మరియు పుస్తకాలు ఇవ్వాలని, ప్రవేట్ విద్యాసంస్థలలో పుస్తకాలు యూనిఫార్మ్ నోటుబుక్ ల విక్రయాల కేంద్రాలను మూసివేయాలని, నూతన విద్యా విధానం 2020 ను తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, యూనివర్సిటీలలో ఖాళీగా ఫోఫెసర్స్ ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యాసంస్థలలో ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలనీ, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు

## హైమాక్స్ లైట్ ను ప్రారంభించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ జులై 10 (వార్త వేదిక సూర్య ):-



ఈ రోజు పి ఏ పల్లి మండలం పుట్టాం గండి గ్రామ పంచాయతీలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ ఆదేశానుసారం పి ఏ పల్లి మండలం పుట్టాం గండిలో బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఆధ్వర్యంలో హైమాక్స్ లైట్ తమ స్వంత నిధులతో హైమాక్స్ లైట్ ను నిర్మించి ప్రారంభించడం జరిగింది

అనంతరం బి ఆర్ ఎస్ మాజీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ గారికి శాలువాతో సత్కరించారు

ఈ కార్యక్రమంలో పట్టం గండి గ్రామ పంచాయతీ బోర్స్ మాజీ గ్రామ శాఖ నాయకులు మూడవత్ జవహర్ లాల్, గుడి బొవోజి బిచ్య నాయక్,నాగేశ్వర్ రావు గణేష్, వెంకట్ రామ్, సరియ నాయక్,శ్రీను,లాలూ,చిన్న నాయక్, బాలాజీ,నక్కల్ పెంట తండా మాజీ ఉప సర్పంచ్ జవహార్ నాయక్,అంతిలాల్,వద్దిపట్ల బి ఆర్ ఎస్ సర్పంచ్ శ్రీను,వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ ఎంకన్న, చింతల్ తండా మాజీ సర్పంచ్ శ్రీను,సర్దార్,మల్లపురం బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మురళి,అజ్మపురం మాజీ సర్పంచ్ రామ కృష్ణ,వద్దిపట్ల ఉమ్మడి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రామావత్ అమృ నాయక్ , సుర నాయక్, తదితరులు పాల్గొనారు

## గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

### రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సుపరిపాలనకు కృషి చేయాలని గవర్నర్ శుభాకాంక్షలు

హైదరాబాద్, జులై 10 ( వార్తా వేదిక సూర్య )




తెలంగాణ రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు శుక్రవారం లోక్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజుకు గవర్నర్ అభినందనలు తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సుపరిపాలన లక్ష్యాల సాధనలో సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. భేటీ సందర్భంగా రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన పలు కీలక అంశాలపై గవర్నర్, ప్రధాన కార్యదర్శి మధ్య చర్చ జరిగింది. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేసే అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సమావేశంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్ కూడా పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
శనివారం
11, జులై 2026
సంపుటి : 2 సంచిక : 52
Follow:

# హుస్నాబాద్‌ను వ్యవసాయం--నైపుణ్యాభివృద్ధి--విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం

**ఆయిల్ పామ్‌కు భారీ ప్రోత్సాహకాలు.. రూ.45.15 కోట్లతో ఏటీసీకి శంకుస్థాపన.. టామ్‌కాం మెగా విదేశీ ఉద్యోగ మేళా.. శాతవాహన ఇంజినీరింగ్ కళాశాల భవనాలకు భూమిపూజ**

**రైతులు, యువత, విద్యార్థుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్‌స్వామి**



హైదరాబాద్, జులై 10, ( వార్తా వేదిక సూర్య )

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో గురువారం అభివృద్ధి కార్యక్రమాల పరంపర కొనసాగింది. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకట్‌స్వామి కలిసి జనగామ గ్రామంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు. అనంతరం తోటపల్లిలో రూ.45.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)కు భూమిపూజ చేశారు. టామ్‌కాం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా విదేశీ ఉద్యోగ మేళాలో పాల్గొని ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. ఉమ్మాపూర్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల శాశ్వత భవనాల నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో 50 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే 14 వేల ఎకరాలకు పైగా సాగు జరుగుతోందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే అవకాశాల నేపథ్యంలో రైతులు దీర్ఘకాలిక లాభదాయక పంట అయిన ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపాలని సూచించారు. ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేల వరకు సబ్సిడీ అందిస్తోందని, నాలుగేళ్ల పాటు అంతర పంటలు సాగు చేసుకునే అవకాశం ఉందన్నారు. నర్మేటలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ అందుబాటులో ఉండటంతో మార్కెటింగ్ సమస్య ఉండదని తెలిపారు.

ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించే గ్రామాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించిన మంత్రి, చిన్న గ్రామాల్లో 100 ఎకరాలకు పైగా, పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలకు పైగా సాగు జరిగితే వరుసగా రూ.5 లక్షలు, రూ.10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహక నిధులు అందజేస్తామని వెల్లడించారు. రైతుల ఆదాయం పెరగడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

హుస్నాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ద్వారా యువతకు రోబోటిక్స్, 3డీ ప్రింటింగ్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, ఎలక్ట్రిక్ వెహికల్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ప్రొడక్ట్ డిజైన్ తదితర ఆధునిక రంగాల్లో శిక్షణ అందుతుందని మంత్రి తెలిపారు. శిక్షణ పొందే ప్రతి విద్యార్థికి నెలకు రూ.2 వేల స్టైపెండ్ అందజేస్తామని పేర్కొన్నారు. హుస్నాబాద్‌ను విద్య, వైద్యం, పర్యాటకం, పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు.

టామ్‌కాం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా విదేశీ ఉద్యోగ మేళాకు సుమారు 1,500 మంది నిరుద్యోగ యువత నమోదు చేసుకోవడం సంతోషకరమని మంత్రి పేర్కొన్నారు. జర్మనీ సహా పలు దేశాల్లో ఉపాధి అవకాశాలు ఉన్నాయని, జర్మన్ భాషా శిక్షణ కేంద్రం ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. జర్మన్ భాష నేర్చుకునే యువతకు వ్యక్తిగతంగా నెలకు రూ.1,000 స్టైపెండ్ అందించేలా కృషి చేస్తామని వెల్లడించారు. వ్యవసాయ పనిముట్ల తయారీ, ఎంఎస్‌ఎంఈ రంగాల్లో ప్రత్యేక నైపుణ్య శిక్షణతో స్వయం ఉపాధికి ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు.

ఉమ్మాపూర్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల శాశ్వత భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషకరమని పేర్కొన్న మంత్రి, ఏడాది వ్యవధిలో నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాస్టల్ నిర్మాణానికి రూ.15 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హుస్నాబాద్ ప్రాంతానికి ఇంజినీరింగ్, లా, ఫార్మసీ కళాశాలలు మంజూరు చేసినట్లు గుర్తుచేశారు.

మంత్రి వివేక్ వెంకట్‌స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో రూ.4 వేల కోట్లకు పైగా వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 119 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రాల్లో శిక్షణ పొందే ప్రతి విద్యార్థికి దేశంలో ఎక్కడా లేని విధంగా నెలకు రూ.2 వేల స్టైపెండ్ అందజేస్తున్నామని చెప్పారు.

టామ్‌కాం ద్వారా దేశ, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం రూ.90 కోట్ల బడ్జెట్ కేటాయించిందని, విదేశాల్లో లక్షల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జర్మన్ భాషతో పాటు ఇతర నైపుణ్యాల్లో శిక్షణ పొంది ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లక్షకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. హుస్నాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న ఏటీసీ, శాతవాహన యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ఈ ప్రాంత యువతకు ఉపాధి, ఉన్నత విద్యలో కొత్త అవకాశాలకు నాంది పలుకుతాయని తెలిపారు.

కార్యక్రమాల్లో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, ఉపాధి శిక్షణ శాఖ డైరెక్టర్ క్రాంతి వెస్లీ, సీపీ రష్మీ పెరుమాళ్, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో రైతులు, యువత పాల్గొన్నారు.






# ఇస్కాన్ స్వర్ణోత్సవాలకు మహేష్ కుమార్ గౌడ్‌కు ఆహ్వానం

**గాంధీభవన్‌లో మీడియాతో పలు రాజకీయ అంశాలపై స్పందన**

**క్రమశిక్షణ విషయంలో రాజీ లేదు.. కార్పొరేషన్ పదవులపై ఈ నెల 15న నిర్ణయం: టీపీసీసీ చీఫ్**

హైదరాబాద్, జులై 10( వార్తా వేదిక సూర్య )

హైదరాబాద్‌లో జరగనున్న ఇస్కాన్ ఆలయ 50వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఆయన సతీమణిని ఆలయ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వర్ణోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి వేడుకల్లో పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రమ్యారావు పాల్గొన్నారు.

అనంతరం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర రాజకీయాలు, పార్టీ వ్యవహారాలు, బీఆర్ఎస్, బీజేపీ నేతల వ్యాఖ్యలపై స్పందించారు.

పార్టీలో ఉన్న చిన్న చిన్న సమస్యలు త్వరలోనే పరిష్కారమవుతాయని, క్రమశిక్షణ కమిటీ అందరికీ సమానంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. కడియం శ్రీహరి, కొండా సురేఖ, తుంగతుర్తి అంశాలపై సచిన్ సావంత్, జగ్గారెడ్డి విషయ సేకరణ చేపట్టి నివేదిక అందజేస్తారని, అనంతరం పార్టీ తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు. ఇద్దరు సీనియర్ నాయకులను పరిశీలకులుగా నియమించామని, వారి నివేదిక ఆధారంగా చర్యలు ఉంటాయని చెప్పారు.

బీఆర్ఎస్ నేత హరీష్ రావుపై విమర్శలు గుప్పించిన మహేష్ కుమార్ గౌడ్, పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీష్ రావు రాష్ట్రానికి ఏమి చేశారని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిన విషయానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హరీష్ రావు కాంగ్రెస్ పార్టీలో చేరాలనుకుంటే రాజకీయ వ్యవహారాల కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వ్యాఖ్యానించారు.

బీఆర్ఎస్ పాలనలో సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆరోపించారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రతిపక్షాలు తట్టుకోలేక విమర్శలు చేస్తున్నాయని అన్నారు. కవిత చేసిన ఆరోపణల్లో కొంత నిజం ఉందని, ప్రాంతీయ పార్టీకి రూ.1,400 కోట్లు ఎలా వచ్చాయన్న ప్రశ్నకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

బీజేపీపై కూడా విమర్శలు చేసిన ఆయన, కేంద్రంలో 12 ఏళ్ల పాలనలో ఇచ్చిన రెండు కోట్ల ఉద్యోగాల హామీని నెరవేర్చకుండా రాష్ట్రానికి వస్తున్నారని అన్నారు. బీజేపీ పాలనను ప్రజలు చూశారని, మళ్లీ ఆ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు.

ఈటల రాజేందర్‌పై కూడా విమర్శలు చేస్తూ, రాష్ట్రంలో నీటి దోపిడీ జరిగిన సమయంలో ఆయన బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఉన్నారని, అప్పటి తప్పిదాలపై మాట్లాడకుండా ఇప్పుడు విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రస్తుతం ఈటల రాజేందర్ బీఆర్ఎస్‌కు మద్దతుగా మాట్లాడుతున్నట్లు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు.

కార్పొరేషన్ పదవుల నియామకాలపై ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటామని మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.



# ఓటరు జాబితాల సవరణకు గడువు పెంచాలి

**ప్రత్యేక సవరణ ప్రక్రియలో పారదర్శకతకు మరింత సమయం అవసరం.. కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరిన బీఆర్ఎస్ ప్రతినిధి బృందం**

హైదరాబాద్ జులై 10 ( వార్తా వేదిక సూర్య )



ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తయ్యేందుకు ఒకటి నుంచి రెండు నెలల పాటు గడువు పొడిగించాలని బీఆర్ఎస్ ప్రతినిధి బృందం భారత ఎన్నికల సంఘాన్ని కోరింది. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో మాజీ లోక్‌సభ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ శుక్రవారం ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధూ, డాక్టర్ వివేక్ జోషితో సమావేశమై పలు కీలక అంశాలపై వినతిపత్రం సమర్పించారు.

సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన బోయినపల్లి వినోద్ కుమార్, ప్రస్తుతం పలు ప్రాంతాల్లో బూత్ లెవల్ అధికారులకు ప్రత్యేక సవరణ ప్రక్రియపై పూర్తి అవగాహన లేకపోవడంతో పాటు అవసరమైన దరఖాస్తు ఫారాలు కూడా అందుబాటులో లేవని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో గుర్తించిన లోపాల ఆధారంగా కొంతమంది అధికారులను మార్చిన విషయాన్ని కూడా వివరించామని చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ తరఫున సుమారు 35 వేల మంది బూత్ లెవల్ అసిస్టెంట్లను నియమించి ప్రతి బూత్‌లో ఓటర్లకు సహకారం అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఓటరు జాబితాల ప్రక్షాళనలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని, స్వచ్ఛందంగా ఆధార్‌తో అనుసంధానం చేస్తే డూప్లికేట్ ఓటర్లను గుర్తించడం సులభమవుతుందని ఎన్నికల సంఘానికి సూచించినట్లు వెల్లడించారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ చాలా నెమ్మదిగా సాగుతోందని, ఇప్పటివరకు కేవలం 5 నుంచి 10 శాతం వరకు మాత్రమే పూర్తైందన్నారు. ఓటర్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదు, డూప్లికేట్ ఓట్ల తొలగింపు వంటి కీలక అంశాలను సమగ్రంగా పూర్తి చేయాలంటే మరింత సమయం అవసరమని పేర్కొన్నారు.

తెలంగాణ--ఆంధ్రప్రదేశ్, తెలంగాణ--మహారాష్ట్ర, తెలంగాణ--కర్ణాటక, తెలంగాణ--ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదైన సందర్భాలు ఉన్నాయని, దేశవ్యాప్తంగా ప్రతి పౌరుడికి ఒకే ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ సూచించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వేల సంఖ్యలో డూప్లికేట్ ఓటర్ల వివరాలను గుర్తించి ఎన్నికల సంఘానికి నివేదికగా అందజేశామని వెల్లడించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ రాజకీయాలకు అతీతంగా, పూర్తిగా నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించాలని బీఆర్ఎస్ కోరినట్లు రవిచంద్ర తెలిపారు. తమ వినతులపై ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించిందని, పరిస్థితులను సమీక్షించి గడువు పెంపుపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

# కాళేశ్వరం రిపేర్లు పూర్తి చేసి వెంటనే పంపులు ఆన్ చేయాలి

**రైతుల ప్రయోజనాలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు**

**కవిత వ్యాఖ్యల్లో వాస్తవం లేదు.. కాంగ్రెస్‌తో అంతర్గత అవగాహన ఉన్నట్లుంది: మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



హైదరాబాద్, జులై 10 ( వార్తా వేదిక సూర్య )

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్న నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని, ప్రతి నీటి చుక్కను కాపాడుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు.

తెలంగాణ భవిష్యత్ నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని గుర్తుచేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లకు మాత్రమే మరమ్మతులు అవసరమని నిపుణులు చెబుతున్నప్పటికీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తోందని ఆరోపించారు. మరమ్మతులు చేపట్టేందుకు ఎల్‌అండ్‌టీ సిద్ధంగా ఉన్నా ప్రభుత్వం అడ్డుకుందని, రిటైర్డ్ ఇంజినీర్లు పంపులు ప్రారంభించాలని సూచించినా స్పందించడం లేదని విమర్శించారు.

కుంటిసాకులు చెప్పడం మానేసి కన్నేపల్లి పంపులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ వేదికగా ఉపయోగించకుండా రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి రైతుల సమస్యలపై అవగాహన లేదని, రియల్ ఎస్టేట్ దృష్టితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్‌ను విమర్శించడం తప్ప ప్రజలకు ఉపయోగపడే ఒక్క మంచి పని కూడా చేయలేదని గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఢిల్లీ చుట్టూ తిరగడానికే పరిమితమయ్యారని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే హైదరాబాద్‌కు భవిష్యత్తులో తాగునీటి సమస్య ఎదురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

దేవాదుల ప్రాజెక్టు పంపులను జూన్ నెలలోనే ప్రారంభించి ఉంటే రైతులకు ఎంతో మేలు జరిగేదని, ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వల్ల దేవాదుల కింద పంటలు ఎండిపోయాయని ఆరోపించారు. రైతుల కష్టాలు అర్థం చేసుకునే కనీస ఆలోచన కూడా ప్రభుత్వానికి లేదని, ప్రభుత్వ వైఖరిపై రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పార్టీపై ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, ఆమె నిరాశ, అసహనంతో మాట్లాడుతున్నారని, ఆమె ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదన్నారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు పరిస్థితులకు అనుగుణంగా నిధులు సమీకరిస్తాయని చెప్పారు. తెలంగాణ అమరవీరులను గుర్తించి వారి కుటుంబాలకు ఉద్యోగాలు, గౌరవం కల్పించింది కేసీఆర్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ ఆలస్యం చేయడం వల్లే అనేక మంది యువకులు అమరులయ్యారని అన్నారు. కవితకు బీఆర్ఎస్ మాత్రమే కనిపిస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీతో ఆమెకు అంతర్గత అవగాహన ఉన్నట్లుగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని నిర్మించి అమరవీరులకు శాశ్వత గౌరవం కల్పించింది కేసీఆర్ ప్రభుత్వమేనని గండ్ర వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు.

# తయారీ రంగానికి తెలంగాణే అత్యంత అనుకూలం



**రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా జర్మన్ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి**

**జర్మనీ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ**

హైదరాబాద్, జులై 10 ( వార్తా వేదిక సూర్య )

దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తయారీ రంగ పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణ అత్యంత అనుకూలమైన గమ్యస్థానమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, పెట్టుబడిదారులకు అనుకూలమైన పారిశ్రామిక విధానాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులతో తెలంగాణను ప్రపంచ స్థాయి తయారీ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేలా జర్మన్ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జర్మనీ ప్రతినిధి బృందాన్ని కోరారు.

శుక్రవారం డాక్టర్ బీఆర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బవేరియన్ ఆర్థిక వ్యవహారాలు, ప్రాంతీయాభివృద్ధి, ఇంధన శాఖ ఉపమంత్రి టోబియాస్ గోత్‌హార్ట్ నేతృత్వంలోని జర్మనీ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణ--జర్మనీ మధ్య పారిశ్రామిక, సాంకేతిక, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చించారు.

రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహకాలు, వేగవంతమైన అనుమతుల విధానం, ప్రపంచ స్థాయి పారిశ్రామిక మౌలిక వసతులను ప్రతినిధి బృందానికి మంత్రి వివరించారు. జీవ విజ్ఞాన శాస్త్రాలు, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, రక్షణ రంగం, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, ప్రెసిషన్ ఇంజినీరింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, సెమీకండక్టర్లు, ఆటోమొబైల్--మొబిలిటీ, కృత్రిమ మేధస్సు, డిజిటల్ హెల్త్, పరిశోధన--ఆవిష్కరణలు, స్వచ్ఛ ఇంధనం, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లు, ఇండస్ట్రీ--4.0 వంటి భవిష్యత్ రంగాల్లో తెలంగాణలో అపార పెట్టుబడి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

అత్యాధునిక సాంకేతికత, పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సమగ్ర పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ--జర్మనీ భాగస్వామ్యాన్ని కేవలం పెట్టుబడులకే పరిమితం చేయకుండా సాంకేతికత, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి రంగాలకు కూడా విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో జర్మనీ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్, హైదరాబాద్‌లో జర్మనీ గౌరవ కాన్సుల్ అమితా దేశాయ్, బవేరియా ఆర్థిక శాఖ కార్యనిర్వాహక సంచాలకురాలు ఉల్రికే హాఫ్‌మన్, బవేరియా ఇండియా కార్యాలయ కార్యనిర్వాహక సంచాలకుడు జాన్ కొట్టాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పట్టణంలో 700 సర్వే నెంబర్లు లో స్థలం లేని వారందరికీ ఇల్లు కట్టించి ఇవ్వాలి

యాదాద్రి భువనగిరి జులై 10 వార్తా వేదిక సూర్య

ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో అనేకమంది నిరుపేదలందరూ స్థలం లేక ఇండ్లు కట్టుకోలేక పోతున్నారు. ఇండ్ల కిరాయిలు విపరీతంగా ఉండడం వలన చేసిన కష్టం జీతం ఇండ్ల కిరాయిలకే సరిపోడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆమెని నిలబెట్టుకోవాలని 700 సర్వే నెంబర్లు ప్రభుత్వ స్థలం ఉన్నందున బోనగిరి పట్టణంలో అందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వాలని రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు.

గతం సంవత్సరం జూలైలో పట్టాలు ఇచ్చిన వారందరూ 700 సర్వే నెంబర్లు ఆ స్థలంలో గుడిసెలు వేసుకోవడం జరిగింది ఆర్డిఓ ఎం ఆర్ ఓ అధికారులు వచ్చి చర్చలు జరిపి ఒక రెండు నెలల్లో స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఇంతవరకు ఇదిగో అదిగో అన్నట్టుగానే ఇస్తామని అంటున్నారు కానీ ఇవ్వడం లేదు. వారం రోజులలో ఇవ్వకుంటే మళ్లీ గూర్చిలు వేస్తామని అధికారులకు గుర్తు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ పట్టణ సెక్రెటేరియట్ సభ్యులు గంధ మల్ల మాతయ్య తదితరులు పాల్గొన్నారు.

Follow:

శనివారం
జులై 11, 2026
సంపుటి : 2, సంచిక : 52

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ఆలేరులో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ఆలేరు /వార్త వేధిక సూర్య :–**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్ర మంత్రులను రోడ్ల మీద తిరగనివ్వమని వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని పి.డి.ఎస్.యూ. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఉదయ్, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్, ఏ.ఐ.ఎస్.ఎఫ్. జిల్లా నాయకులు కందుల మధు, పి.వై.ఎల్. రాష్ట్ర కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. బంద్ అనంతరం వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన కూడా ఇప్పటివరకు విద్యారంగంలో ఉన్న సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని, కెసిఆర్ ప్రభుత్వాన్ని తిట్టి విద్యార్థులకు నేను న్యాయం చేస్తానని అధికారంలోకి వచ్చిన రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల కాలంలో విద్యార్థులకు చేసింది ఏదీ లేదని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 27 వేల స్కూళ్లను 4 వేలకు కుదించి గ్రామీణ విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేయాలని చూస్తున్నారని, పేద విద్యార్థులను విద్యకు దూరం చేసి మిగతా వారిని ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లకు వెళ్లేలా ప్రణాళికలు రచిస్తున్నారని, దానిలో భాగమే ఈ 23 వేల స్కూళ్ల మూసివేత అని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్టులను, టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ముఖ్యంగా పెండింగ్లో ఉన్న 10,500 కోట్ల స్కాలర్షిప్లను విడుదల చేయాలని, కొత్త జీఓల పేరుతో విద్యార్థులను మోసం చేసే ఆలోచనలు మాని వెంటనే స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రైవేట్ స్కూళ్లను కేటగిరీలుగా విభజించి ఫీజులను నియంత్రించాలని, విచ్చలవిడిగా కార్పొరేట్ స్కూల్ లకు ఇస్తున్న అనుమతులను రద్దు చేయాలని, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని, మొత్తం మధ్యాహ్న భోజన పథకాలని ప్రైవేట్ సంస్థలకు కాకుండా మహిళా




సంఘాలకు అప్పజెప్పాలని, ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రిని మంత్రులను రోడ్ల మీదికి రాకుండా అడ్డుకుంటామని, గత పాలకులకు పట్టిన గతే కాంగ్రెస్ పాలకులకు కూడా పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిడాల ప్రవీణ్, ఎస్.ఎఫ్.ఐ. మండల అధ్యక్షుడు మద్దెల సాయి, ఎం.డి. లతీఫ్, గణేష్, పి.డి.ఎస్.యూ. జిల్లా నాయకులు ప్రణయ్, మహేష్, చందు, చరణ్, లవన్, బన్నీ, కిరణ్, భాను తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయ సహకార సంఘం సభ్యుడిగా గంధమల్ల నరసింహ

**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య:–** కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తగా ఎన్నో ఏళ్లుగా పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు విశేష కృషి చేస్తున్న గంధమల్ల నరసింహకు సముచిత గుర్తింపు లభించింది. ఆయనను వ్యవసాయ సహకార సంఘం సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు కలిసి నరసింహకు పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై నరసింహను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ సముచిత గుర్తింపు ఉంటుందని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, మాజీ సర్పంచ్ ఫైళ్ళ వినోద్ సుధాకర్ రెడ్డి, నాంచారిపేట పాల సంఘం చైర్మన్ ఫైళ్ళ సుదర్శన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ శర్మ, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు






గంధమల్ల లింగస్వామి, భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ నరసింహ, సీనియర్ నాయకులు ఫైళ్ళ రాజిరెడ్డి, ముసుకు బాల్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి డీలర్ల ఎండి మదర్ పాల్గొన్నారు. వీరితో పాటు నాంచారిపేట వార్డు సభ్యులు గంధమల్ల లక్ష్మీ జహంగీర్, గంధమల్ల స్వప్న అనిల్, సీనియర్ నాయకులు గంధమల్ల గిరి, ప్యాక్స్ మాజీ వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, పాల సంఘం డైరెక్టర్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, ఎంకన్న, బచ్చే శీను, ఏనుగు శ్రీధర్ రెడ్డి, దేవల శేఖర్, గంధమల్ల రామచందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఏకు సంతోష్ రెడ్డి, యూత్ నాయకులు పీసరి శ్రీకాంత్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు ఎండి అస్గర్, గంధమల్ల మధు, గంధమల్ల జహంగీర్ మరియు పలువురు నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొని నూతన సభ్యుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందచేత

**- లబ్ధిదారునికి రూ.28,500 అందజేసిన బర్రె పూజిత - జహంగీర్ కౌన్సిలర్**




**యాదాద్రి భువనగిరి /వార్త వేదిక సూర్య:–**భువనగిరి పట్టణంలోని 23వ వార్డు ఇందిరానగర్‌కు చెందిన బండారు లింగం (తండ్రి: యాదగిరి)కు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ. 28,500 ఆర్థిక సాయాన్ని భువనగిరి బర్రె పూజిత కౌన్సిలర్ – బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్ బర్రె పూజిత, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గురువారం లబ్ధిదారునికి చెక్కును అందించారు. ఈ సందర్భంగా బర్రె పూజిత– జహంగీర్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఊరటనిస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెక్కు అందుకున్న బండారు లింగం కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, స్థానిక కౌన్సిలర్ బర్రె పూజిత లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు రవి వర్ధన్ బర్రె క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# మానవ అభివృద్ధికి శాస్త్రవేత్తల త్యాగాలే మూలం: ఎస్ఎస్ఎఫ్




**భీమారం, జూలై 10 (వార్త వేదిక సూర్య):–**ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త నికోలా టెస్లా జయంతి సందర్భంగా హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం భీమారంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైంటిఫిక్ స్టడీ ఫోరం (ఎస్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు చార్వాక, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల సుమన్ మాట్లాడుతూ ఆల్టర్నేటింగ్ కరెంట్ విద్యుత్ వ్యవస్థ అభివృద్ధిలో నికోలా టెస్లా చేసిన సేవలను వివరించారు. శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా తపన, ప్రశ్నించే స్వభావం సమాజాభివృద్ధికి అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం మూఢనమ్మకాల నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు సైంటిఫిక్ మ్యాజిక్ షో నిర్వహించారు. అందులో ప్రదర్శించిన అంశాల వెనుక ఉన్న శాస్త్రీయ సూత్రాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానికి పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు ఉషారాణి అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు నికోలా టెస్లా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టెస్లా ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విజ్ఞాన శాస్త్రాభిమానులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొమ్మిడి ఇంద్రారెడ్డి నియామకం

**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), జూలై 10**



**వార్త వేదిక సూర్య :** భారత జాతీయ కార్మిక యూనియన్ కాంగ్రెస్ ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొమ్మిడి ఇంద్రారెడ్డి ని నియమిస్తూ, ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి అధికారిక నియామక పత్రాన్ని ఇంద్రారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా డా. జి. సంజీవ రెడ్డి గారు మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం, సంస్థ బలోపేతం, ఐ ఎన్ టి యు సి సిద్ధాంతాల విస్తరణ కోసం అంకితభావంతో పనిచేయాలని శ్రీ ఇంద్రారెడ్డి గారికి సూచించారు.
రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ, సంస్థను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జాతీయ ఉపాధ్యక్షులు, ఐ ఎల్ ఓ మెంబర్ సత్యజిత్ రెడ్డి ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర చీఫ్ వైస్ ప్రెసిడెంట్, టీజేఇయు అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ గారు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని కొమ్మిడి ఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విజయవంతమైన విద్యాసంస్థల బంద్

**- విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని**

**ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకుల డిమాండ్**

**మోటకొండూరు, జులై 10(వార్త వేదిక సూర్య):–** విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపుమేరకు మోటకొండూరు మండలంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ గురువారం విజయవంతమైంది. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసివేసి బంద్ నిర్వహించారు.

**ప్రభుత్వానికి విద్యార్థి సంఘాల డిమాండ్లు**

ఈ బంద్‌లో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ గాధగాని మణికంఠ, ఏఐవైఎఫ్ మండల కన్వీనర్ ఆలేటి సాయికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదించే ఆలోచనను ప్రభుత్వం తక్షణమే మానుకోవాలి. రాష్ట్రానికి పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రెండు జతల ఏకరీతి దుస్తులు (యూనిఫాం), పాఠ్యపుస్తకాలు అందించాలి. ప్రైవేటు, కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టి, ఫీజుల నియంత్రణకు కఠిన చట్టం తీసుకురావాలి, విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక (లెక్చరర్) పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు (స్కాలర్‌షిప్స్), ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి. విద్యా వ్యతిరేక జీవో నెంబర్ 7, 8, 9లను రద్దు చేయాలి, కాంగ్రెస్ పార్టీ విద్యారంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేస్తూ, విద్యార్థులకు ఐదు లక్షల విద్యా భరోసా కార్డులతో పాటు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందించాలి, రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి, విద్యా హక్కు చట్టాన్ని కఠినంగా అమలు చేస్తూ, ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశం కల్పించాలి, విద్యాసంస్థల్లో ర్యాగింగ్ మరియు మత్తు పదార్థాల (డ్రగ్స్) నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలి.

జాతీయ విద్యా విధానం 2020 (ఎన్ఈపీ)ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలి, జూనియర్ (ఇంటర్) కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకుడు ఆదేపు నరేష్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు గాజుల నందు, బి. సాయి, వస్పరి శ్రీకాంత్, దూడల అరవింద్, లోకేష్, మారబోయిన భవాని, కొల్లూరు దీక్షిత, కొల్లూరు హర్షిని, గాజరాజ అశ్విని, భేటి సహస్ర, గుర్రాల బన్నీ, కాటిక అరవింద్, గుర్రాల రాము, గుర్రాల ఈశ్వర్, గుర్రాల అఖిల్, ఆలకుంట్ల మనోజ్, కాటిక శివ, ఆదేపు సిద్దు, గంధమల్ల చంటి, గంధమల్ల చరణ్ తదితరులు పాల్గొన్నారు.







# విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**వలిగొండ: జులై 10 ( వార్తావేదిక సూర్య ):**
వలిగొండ మండల వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది ఈ సందర్భంగా బంద్ లో పాల్గొని మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు వెల్లంకి మహేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వెంటనే రెండు జతల యూనిఫార్మ్‌లను అందించాలని, సంక్షేమ వసతి గృహాలకు శాశ్వత సొంత భవనాలు నిర్మించి తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, పడకలు, బెడ్‌షీట్లు, దుస్తులు తదితర అన్ని మౌలిక సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని వెంటనే అమలు చేయాలని, రాష్ట్రంలోని 27 వేల పాఠశాలలను 4 వేల పాఠశాలలుగా కుదించే ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న మండల విద్యాధికారి (ఎంఈఓ) పోస్టులను తక్షణమే భర్తీ చేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని, రాష్ట్రానికి పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు సరిపడా బస్సు సౌకర్యాలు కల్పించి, అన్ని విద్యాసంస్థల వద్ద ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సులు నిలిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్



పట్టణ అధ్యక్షులు భువనగిరి సాయి సల్మాన్ చంద్ర రోహన్ శివ సాయి కార్తీక్ ప్రణీత్ ఏసోఫ్ మరియు ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ బాలగోని మత్యగిరి, కనక బోయిన నందు, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కన్నెబోయిన శివ సాయి, కనక బోయిన జస్వంత్, కూర అక్షయ్, ఆవుల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

8 యాదాద్రి భువనగిరి GENERAL NEWS
https://epaper.vaarthavedhikasurya.com

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

శనివారం
జులై 11, 2026
సంపుటి : 2, సంచిక : 52

Follow:




# ధర్మారెడ్డి కాలువ అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ ; జులై 10 ( వార్తా వేదిక సూర్య ):** వలిగొండ మండలం లోని సంగెం--ధర్మారెడ్డిపల్లి--గోకారం గ్రామాల పరిధిలో రూ.124 కోట్ల వ్యయంతో చేపట్టిన ధర్మారెడ్డి కాలువ అభివృద్ధి పనులను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యత, కాలువ వెడల్పు, లోతు, నీటి ప్రవాహానికి చేపట్టిన ఏర్పాట్లు, కాలువకు ఆనుకుని నిర్మిస్తున్న దారి తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ధర్మారెడ్డి కాలువ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని అన్నారు. కాలువలో రాళ్లు, మట్టి, పిచ్చి మొక్కలు పేరుకుపోవడంతో నీటి ప్రవాహం నిలిచిపోయి రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అంతేకాకుండా కాలువ పక్కన ఉన్న దారి కూడా పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు, రైతులు నడిచి వెళ్లడానికే ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయని గుర్తు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రూ.124 కోట్ల భారీ నిధులను మంజూరు చేసి ధర్మారెడ్డి కాలువను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. కాలువలో ఉన్న అడ్డంకులన్నింటినీ తొలగించి, నీరు ఎలాంటి ఆటంకం లేకుండా చివరి ఆయకట్టు వరకు చేరే విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనులు చేపట్టామని పేర్కొన్నారు.కాలువతో పాటు పక్కనే ఉన్న రహదారిని కూడా అభివృద్ధి చేయడం వల్ల గతంలో నడవడానికి కూడా వీలు లేని పరిస్థితి నుంచి నేడు వాహనాలు సైతం సులభంగా రాకపోకలు సాగించే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ అభివృద్ధి పనులు రైతులతో పాటు స్థానిక ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనకరంగా నిలుస్తాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేపట్టిన మూసీ ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా సంగెం బ్రిడ్జి మంజూరు కావడం ఈ ప్రాంత అభివృద్ధిలో మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి రూపాయి ప్రజల సంక్షేమానికే ఖర్చు చేస్తోందని అన్నారు.ధర్మారెడ్డి కాలువ అభివృద్ధి పనులు పూర్తికావడంతో సంగెం, ధర్మారెడ్డిపల్లి, గోకారం, వర్కట్‌పల్లి గ్రామాల రైతులకు సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ కాలువ ద్వారా వేల ఎకరాలకు సాగునీరు అందడంతో వ్యవసాయోత్పత్తి పెరగడమే కాకుండా రైతుల ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ నెల 17వ తేదీన ధర్మారెడ్డి కాలువలో నీటిని విడుదల చేయనున్నట్లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పంటల సాగును మరింత విస్తరించి అధిక దిగుబడులు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, మిగిలిన పనులను నిర్ణీత గడువులోపు పూర్తి చేసి ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వలిగొండ మండల, పట్టణ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, సీనియర్ నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రీ ప్రైమరీ స్కూల్ ను ప్రారంభించిన సర్పంచ్ మందుల రేణుక కిరణ్



**అడ్డగూడూర్,జులై 10(వార్త వేదిక సూర్య):** అడ్డగూడూరు మండలం చౌళ్లరామారం గ్రామంలో గల పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన ప్రీ ప్రైమరీ స్కూల్ ను గ్రామ సర్పంచ్ మందుల రేణుక కిరణ్ ప్రారంభించారు. ఇనస్రక్టర్ గా ఎల్లబోయిన రసజ్ఞ, ఆయగా గూడెల్లి సైదమ్మ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గ్రామ సర్పంచ్ మందుల రేణుక కిరణ్ శాలువాతో సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మాట్లాడుతూ.. ప్రీ ప్రైమరీ విద్య చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సవిత, ఉపసర్పంచ్ తోట కృష్ణారెడ్డి, వార్డు సభ్యుడు కమ్మంపాటి నరేష్, మాజీ ఉపసర్పంచ్ మందుల యాదగిరి, గ్రామస్తులు తోట భాస్కర్ రెడ్డి, కూకట్ల రాజు, కోడల శ్రీకాంత్, గుడెల్లి బాబు, ఏల్లబోయిన శ్రీకాంత్, అంగన్‌వాడీ సిబ్బంది, హైస్కూల్ ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయి పర్యవేక్షణాధికారిని నియమించాలి




**రామన్నపేట (వార్తా వేదిక సూర్య) జులై 10 :** ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖకు వైద్య విధాన పరిషత్ కమిషనర్ ను వెంటనే నియమించాలని బ్రాంచ్ అధ్యక్షులు టి శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలో ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖలో అతి కీలకమైన వైద్య విధాన పరిషత్ లో గత కమిషనర్ మే నెలలో పదవీ విరమణ చేసినప్పటికీ, ఇంతవరకు ఆ స్థానంలో ఎవరినీ పూర్తిస్థాయి పర్యవేక్షణాధికారిని నియమించక పోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తూ, రాష్ట్ర వ్యాప్తంగా తమ ఆకాంక్షను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి జాయింట్ యాక్షన్ కమిటీ, మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో నిరసన ప్రదర్శననిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు బదిలీ అయిన హాస్పిటల్స్ లో పనిచేస్తున్న టీ వీ వీ పీ ఉద్యోగులను టీ వీ వీ పీ హాస్పిటల్స్ లో సర్దుబాటు ప్రక్రియ ఆలస్యం కావడం, సాధారణ బదిలీలలో ఏర్పడ్డ సమస్యలపై సరైన చర్యలు తీసుకోవడం, ఉద్యోగుల పదోన్నతులు, ఉద్యోగుల సర్వీసెస్ క్రమదద్దీకరణ నిలిచిపోవడం,190 జీ . ఓ అమలులో జాప్యం కావడం, కాంట్రాక్ట్ ఉద్యోగుల కొనసాగింపు ఉత్తర్వులు రాకపోవడం, పెండింగ్ బిల్లుల చెల్లింపు లో ఆలస్యం కావడం ఇంకా ఇలాంటి అనేక రకాల సమస్యల పరిష్కారానికి, ఆయా విషయాల గురించి తమ ఉన్నతాధికారులకు విన్నవించుకొనే అవకాశం లేని పరిస్థితి ఉందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వెంటనే అర్హులైన, అనుభవజ్ఞులైన వైద్యాధికారిని డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ గా మారబోతున్న తెలంగాణ వైద్య విధాన పరిషత్ కు పూర్తిస్థాయి డైరెక్టర్/ కమిషనర్ ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పి శ్రీనివాస్, శ్రీలత, రమేష్, గణేష్, వాసంతి, జ్యోతి, సంగీత, ప్రసన్న, సుశీల, శారద, మాలిక్, నాగవర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**- భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ**



**(యాదాద్రి భువనగిరి బ్యూరో ), జులై 10 వార్తా వేదిక సూర్య :** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అన్నారు. శుక్రవారం న్యూ ఢిల్లీ నుండి కార్యదర్శి నవీన్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి హాజరయ్యారు. .ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని అన్నారు. ప్రతి ఎన్నికకు ముందు ఎన్నికల జాబితాను నవీకరించవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నుండి అర్హత కలిగిన ప్రతి భారత పౌరుడు, ఆయా నియోజకవర్గంలో సాధారణ నివాసితులు, చట్టపరంగా అనర్హులు కాని వారు ఓటరుగా నమోదు కావచ్చని తెలిపారు. ఇంటింటి సర్వేలు, బూత్ స్థాయి అధికారుల పని తీరు, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల 24 తేదీ నాటికి డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, దేశ వ్యాప్తంగా గతంలో కూడా పలు మార్లు ప్రత్యేక సవరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఏ ఒక్క అర్హులైన పౌరుడు ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలోకి చేరకుండా జిల్లా ఎన్నికల అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేసిన ఓటర్లందరినీ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందని, విచారణ లేకుండా ఏ ఓటరు పేరును జాబితా నుండి తొలగించకూడదని తెలిపారు. దరఖాస్తుదారులకు తగిన విచారణ ద్వారా వారి అర్హతను ధృవీకరించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత ఎవరైనా అసంతృప్తిగా ఉంటే జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేపట్టడం జరుగుతుందని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1 వేయి 200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉ ండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ 99.6 శాతం, డిజిటైజేషన్ ప్రక్రియ 21.94 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన ఫారాలు ఈరోజు పంపిణీ పూర్తి చేసి డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ చేసిన డాటా ఆధారంగా ఎన్యుమరేషన్ ఫారాలను సరిచూసుకొని డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, ఎలక్షన్ సెల్ సూపర్ డెండెంట్, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ప్రైవేట్ ఫీజుల దోపిడీని అరికట్టాలి: ఎస్ఎఫ్ఐ**

**రామన్నపేటలో విద్యాసంస్థల బంద్ విజయవంతం**



**రామన్నపేట(వార్తా వేదిక సూర్య) జులై 10 :** ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్ రామన్నపేట మండలంలో విజయవంతమైంది.మండలంలోని పలు గ్రామాల్లో విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతుల ను బహిష్కరించి బంద్‌కు మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో తగిన ఉపాధ్యాయుల నియామకం, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, డిజిటల్ బోధన వంటి అన్ని మౌలిక సదు-పాయాలను ప్రభుత్వం తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను ప్రభుత్వం విరమించుకొని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన, ఉచిత, సమాన విద్య అందేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతాయని తెలిపారు. మండలంలో ఎస్ఎఫ్ఐ బందుకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు పెద్ది అక్షిత, మండల నాయకులు పిట్టల నవీన్, తుర్కపల్లి లోకేష్, బూడిద ఆదిత్య, అప్పం అభిరుప్, నవదీప్, భూక్య సంతోష్,లోకేష్ శివమణి,నాగటి,చందు, నరేష్, జస్వంత్, సంజయ్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## మండల విద్యాశాఖాధికారిగా సురేందర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**రామన్నపేట, (వార్తా వేదిక సూర్య) జులై 10 :** రామన్నపేట మండల నూతన విద్యాశాఖాధికారి (వీజూ)గా వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. తరగల్ల సురేందర్ రెడ్డి శుక్రవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని ఉపాధ్యాయులందరూ పూర్తి అంకితభావంతో పనిచేసి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 శాతం ఫలితాలను సాధించి, జిల్లాలోనే రామన్నపేట మండలాన్ని అగ్రగామిగా నిలపాలని ఉపాధ్యాయులకు సూచించారు.అలాగే, ప్రతి ఉన్నత పాఠశాల నుండి విద్యార్థులు ఎన్‌ఎమ్‌ఎమ్‌ఎస్ (చీవీమీ), ట్రిపుల్ ఐటీ (×××) లలో ప్రవేశాలు పొందేలా ప్రత్యేక కృషి చేయాలని, అందుకు తన వంతుగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులందరూ ఎఫ్ఎల్ఎన్ (ఖీూచీ) కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆదేశించారు.నూతన విద్యాశాఖాధికారికి ఘన సన్మానం సురేందర్ రెడ్డి మండల విద్యాశాఖాధికారిగా బాధ్యతలు స్వీకరించిన శుభసందర్భాన్ని పురస్కరించుకొని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు, జి.హెచ్.ఎమ్ (+ఎవీ) అసోసియేషన్ వారు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్స్ శ్రీ కె. శేఖర్, డి. స్వామి, శేషాచారి, పి.ఆర్.టి.యు (గ్రా=ఖ) మండల సెక్రటరీ రహీం, ఉపేందర్ రెడ్డి, రాధాకృష్ణ బాబు, విజయ-ంవెంకన్న, మరియు పి.ఇ.టి (గ్రాజు) అసోసియేషన్ నుండి పి. మణి తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**